సాక్షి
ప్రకాశం

గురువారం । 29 । ఫిబ్రవరి । 2024



తెలుగుదేశం పార్టీ మునిగే నావ

తెలుగుదేశం పార్టీ మునిగే నావ అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. మద్దిపాడు మండలం నందిపాడులో ఆయన మాట్లాడారు.

- 8లో..



సమస్యలన్నింటినీ పరిష్కరిస్తా

సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఊళ్లపాలెంలో ఆయన మాట్లాడారు.

- 8లో..

గరిష్టం/కనిష్టం
34/23

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. పొగమంచు కురుస్తుంది.

న్యూస్‌రీల్

వెలిగొండ సొరంగ నిర్మాణం పరిశీలన

● సీఎం పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, పైలాన్‌లు పరిశీలించిన అధికారులు



సొరంగ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్, అధికారులు

పెద్దదోర్నాల: మండల పరిధిలోని కొత్తూరు వద్ద చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టు సొరంగ నిర్మాణ పనులను మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా, మార్కాపురం డీఎస్పీ బాల సుందరం బుధవారం సందర్శించారు. మార్చి 6వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టు సొరంగ నిర్మాణ పనులను పరిశీలించేందుకు కొత్తూరు ప్రాంతానికి వచ్చే అవకాశం ఉండటంతో అధికారులు బుధవారం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా సొరంగ నిర్మాణ ప్రాంతానికి చేరుకున్న అధికారులు తొలుత హెలిప్యాడ్ ప్రాంతాన్ని, సమీపంలోనే ఏర్పాటు చేసిన పైలాన్‌ను పరిశీలించారు. సీఎం పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. అనంతరం రెండు సొరంగ నిర్మాణ పనుల ప్రాంతాన్ని పరిశీలించారు. ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, తహశీల్దార్ హమీద్, ఎస్సై అంకమరావు, ఆర్ఐ నాగేశ్వరరావుతో పాటు ఇరిగేషన్ అధికారులు పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు.

నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు

చీమకుర్తి: ఒంగోలు-1 పొగాకు వేలం కేంద్రంలో 29వ తేదీ గురువారం నుంచి పొగాకు కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు బోర్డు అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలు-1 వేలం కేంద్రం పరిధిలో 3,026 మంది రైతులు 5,706 హెక్టార్ల పొగాకు సాగుకు అనుమతినివ్వగా 8,575 హెక్టార్లు సాగు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. 9.8 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తికి అనుమతినివ్వగా 16 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి రావచ్చని అంచనా వేస్తున్నారు. పొగాకు కొనుగోళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా రైతులంతా హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

బీపీఈడీ పరీక్షలకు 700 మంది హాజరు



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఏకేయూ రిజిస్ట్రార్ హరిబాబు

ఒంగోలు: బీపీఈడీ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీ పరిధిలోని 9 వ్యాయామ విద్య కాలేజీలకు సంబంధించి ఆరు సెంటర్లలో జరుగుతున్న మొదటి సెమిస్టర్ పరీక్షలను రిజిస్ట్రార్ బి.హరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొత్తం 700 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. పొదిలిలో సర్ సీవీ రామన్ పీజీ కాలేజీ, మార్కాపురంలోని శ్రీసాధన డిగ్రీ కాలేజీలలోని పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.

శస్త్రచికిత్స చేసి ప్రాణం పోసి..

పేదలకు ఆరోగ్య సేవలు అందించే ఒంగోలు రిమ్స్ తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైంది. దాక్టర్లు ఉంటే నర్సులు ఉండేవారు కాదు. నర్సులు ఉంటే సిబ్బంది ఉండేవారు కారు..మరో వైపు వైద్య పరికరాల కొరత..దీంతో సరైన వైద్యసేవలు అందక ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించక తప్పేది కాదు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఆస్పత్రి రూపురేఖలు మారిపోయాయి. వైద్యులు, సిబ్బంది కొరత తీరిపోయింది. ఆధునిక పరికరాలు సైతం సమకూరాయి. ఖరీదైన సూపర్ స్పెషాలిటీ సేవలు ఉచితంగా అందుబాటులోకి వచ్చాయి. చిన్నపాటి ఆపరేషన్ నుంచి పెద్ద ఆపరేషన్ వరకు చేస్తూ ప్రాణాలు కాపాడుతున్నారు.



- ఒంగోలు రిమ్స్‌లో అత్యాధునిక వైద్య పరికరాలు
- అందుబాటులో సూపర్ స్పెషాలిటీ సేవలు
- పెరిగిన ఆపరేషన్లు, వైద్య పరీక్షలు
- రోజుకు సరాసరి 15 కి పైగా ఆపరేషన్లు
- ఒక్క నెలలో 5301 ఎక్స్‌రేలు
- వచ్చే నెల నుంచి క్యాథ్‌ల్యాబ్ సేవలు అందుబాటులోకి

ఒంగోలు టౌన్: నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలందించాలన్న లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఒంగోలు నగరంలో రిమ్స్ పురుడుపోసుకుంది. జిల్లా వాసులకు అత్యుత్తమ వైద్యం అందేది. ఆయన అకాల మరణం తర్వాత ఆస్పత్రి పరిస్థితి దయనీయంగా మారిపోయింది. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఆస్పత్రి పనితీరు మరీ దారుణంగా తయారైంది. డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, వైద్య పరికరాల కొరతలతో ప్రజలు ఇటు వైపు రావడం మానేశారు. చిన్నపాటి ఆపరేషన్ అయినా ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన దుస్థితి. మెరుగైన వైద్యసేవల కోసం సుదూర నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక రిమ్స్ రూపురేఖలు మారిపోయాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్ద పీట వేయడంతో అత్యాధునిక సేవలు అందుబాటులోకి వచ్చాయి. వైద్యుల కొరత లేకుండా ఖాళీలను భర్తీ చేశారు. పూర్తిస్థాయిలో నర్సింగ్ సిబ్బందిని నియమించారు. ల్యాబొరేటరీ, ఎక్స్‌రే, స్కానింగ్, సిటి స్కానింగ్, ఎంఆర్‌ఐ స్కానింగ్ తదితర వైద్య పరికరాలను సమకూర్చారు. రిమ్స్‌ను సర్వజన ఆస్పత్రిగా స్థాయిని పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడమే కాకుండా తగిన విధంగా ప్రజలకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారు. దాంతో ఇప్పుడు జిల్లాలోని నలుమూలలకు చెందిన ప్రజలు సైతం చికిత్స కోసం ఇక్కడికి వస్తున్నారు. కాన్పులు, ఆపరేషన్లు, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ముఖ్యంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో వేలాది రూపాయలు ఖర్చు చేస్తేనే కానీ అందని నాణ్యమైన వైద్య సేవలను ఇక్కడ అందుబాటులోకి తెచ్చారు. అత్యంత ఖరీదైన ఎంఆర్‌ఐ పరీక్షలను సైతం ఉచితంగా చేయడంతో పాటుగా అవసరమైన ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నారు. జీజీహెచ్‌లో



ఆటో ప్రమాదంలో గాయపడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న షేక్ ఖాశీం సాహెబ్

ప్రతి రోజు 15కి పైగా ఆపరేషన్లు చేస్తున్నారు. మొత్తం మీద చూస్తే రోజుకు కనీసం 10 నుంచి 15 వరకు మేజర్, 50 నుంచి 100 వరకు మైనర్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క క్రిటికల్ కేర్ విభాగంలోనే 36,591 మందికి అత్యవసర వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడారు. జనరల్ మెడిసిన్‌లో 47,396 మందికి చికిత్స చేశారు. న్యూరో సర్జరీ విభాగంలో 3835 మందికి, కంటి విభాగంలో 19,131 మందికి వైద్య సేవలను అందించారు. గైనకాలజీకి సంబంధించి 13,421 మందికి అత్యవసర వైద్య సేవలను అందించారు. చిన్న పిల్లలకు సంబంధించి 12,038 మందికి నాణ్యమైన వైద్య సేవలు అందించారు.

రూ.200కే ఎంఆర్‌ఐ

వైద్య చికిత్సలో ఎంఆర్‌ఐ పరీక్షలు ఎంతో కీలకంగా మారాయి. అయితే పరీక్షలు చాలా ఖరీదైనవి కావడంతో నిరుపేద సామాన్య ప్రజలు ఈ పరీక్షలు చేయించుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. రూ.5 వేల నుంచి రూ.8 వేల వరకు ఖరీదు చేసే ఈ పరీక్షలను జగన్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. కేవలం రూ.200 కే ఎంఆర్‌ఐ స్కానింగ్‌లు చేస్తున్నారు. వేల రూపాయలకు పైగా ఫీజు తీసుకునే అల్ట్రా సౌండ్ స్కానింగ్, రూ.300 వరకు ఫీజులు తీసుకునే ఎక్స్‌రేలను పూర్తి ఉచితంగా చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 26 నుంచి ఫిబ్రవరి 25 వరకు పరిశీలిస్తే...320 ఎంఆర్‌ఐ, 1201 సీటీ స్కానింగులు తీశారు. అలాగే 5301 ఎక్స్‌రేలను తీయడం గమనార్హం. అంటే రోజుకు 177కు పైగా ఎక్స్‌రేలు తీశారు. 1895 అల్ట్రా సౌండ్‌స్కానింగులు తీయడం గమనార్హం.

త్వరలోనే క్యాథ్‌ల్యాబ్..

గుండె జబ్బులకు ఇక ఒంగోలులోనే సంపూర్ణ వైద్యం లభించనుంది. ఇప్పటి వరకు ఇక్కడ ఈసీజీ, 2డి ఎకో, గుండె జబ్బును నిర్ధారించే రక్త పరీక్షలు మాత్రమే చేసేవారు. గుండె రక్తనాళాలలో ఏదైనా పూడికలు ఉంటే తదుపరి చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్‌కు రెఫర్ చేసేవారు. దీంతో నిరుపేద సామాన్య మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు. ఇది గమనించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రితో మాట్లాడి, అధికారులతో చర్చించి క్యాథ్‌ల్యాబ్‌ను మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ నెలకల్లా క్యాథ్‌ల్యాబ్ అందుబాటులోకి వచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఒంగోలులోనే గుండె జబ్బులకు అవసరమైన చికిత్సలు చేసే అవకాశం ఉంటుంది. యాంజియోగ్రామ్‌లు చేసి అవసరమైన వారికి స్టెంట్లు వేస్తారు. దీనివల్ల జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.

ఇప్పటి వరకు చేసిన ఆపరేషన్లు ఇలా..

నెల	మేజర్ ఆపరేషన్లు	మైనర్ ఆపరేషన్లు	సిజేరియన్లు
2023			
జనవరి	260	1482	69
ఫిబ్రవరి	350	1713	80
మార్చి	318	1885	61
ఏప్రిల్	354	1702	114
మే	443	1997	91
జూన్	333	2076	90
జూలై	518	1809	107
ఆగస్టు	300	2215	84
సెప్టెంబర్	418	2201	84
అక్టోబర్	360	2174	74
నవంబర్	448	2221	76
డిసెంబర్	532	3200	71
2024 జనవరి	304	2265	-



అపెండిసైటిస్‌కు ఆపరేషన్ చేయించుకొని చికిత్స పొందుతున్న హెమిమా

ఆపరేషన్ చేసి ఆదుకున్నారు



మా అమ్మాయికి కడుపునొప్పి రావడంతో ఇక్కడికి తీసుకొచ్చాం. వెంటనే ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్న వైద్యులు అవసరమైన పరీక్షలు చేయడమే కాకుండా అత్యవసరంగా ఆపరేషన్ చేసి మా అమ్మాయి ప్రాణాలు కాపాడారు. ఇదే వైద్యం కోసం ప్రైవేటు వైద్యం కోసం వెళ్తే చాలా డబ్బులు ఖర్చు చేయాల్సి వచ్చేది. ఇక్కడి వైద్యులు, నర్సులు బాగా చూస్తున్నారు. చక్కగా మాట్లాడడమే కాకుండా మాకు ధైర్యం చెబుతున్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక మాకు జరిగిన మేలులో ఇది కూడా ఒకటి.

– మరియమ్మ, చీమకుర్తి

యాక్సిడెంట్ కేసులు ఎక్కువగా వస్తున్నాయి



ఇటీవల కాలంలో యాక్సిడెంట్ కేసులు ఎక్కువగా వస్తున్నాయి. తలకు గాయాలు కావడంతో అత్యవసర చికిత్స చేయాల్సి ఉంటుంది. ఒక్కోసారి అర్జంట్‌గా ఆపరేషన్లు చేయాలి. వెన్నెముక గాయాలతో కూడా ఎక్కువ మంది వస్తున్నారు. గతంలో అయితే చికిత్స కోసం గుంటూరు, విజయవాడ, చెన్నయ్‌లకు వెళ్లేవారు. ఇప్పుడు ఒంగోలు జీజీహెచ్‌లోనే నాణ్యమైన వైద్యం లభిస్తోంది. దాంతో ఇప్పుడు ఇక్కడే ఆపరేషన్లు చేయించుకుంటున్నారు. ఒక్క 2023లోనే న్యూరో సర్జరీకి సంబంధించి జీజీహెచ్‌లో 150 ఆపరేషన్లు చేశారు.

– డాక్టర్ షేక్ వలిబాబు, న్యూరో సర్జన్, జీజీహెచ్

ఒక్క అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తా

● రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సురేష్


సింగరాయకొండ (మర్రిపూడి): వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన రెండు నెలలకే అభివృద్ధి అంటే రుచి చూపించానని ఒక్కసారి కొండపి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సింగరాయకొండ మండలంలోని ఊళ్లపాలెం గ్రామంలోని పలు అభివృద్ధి పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుధవారం మంత్రి సురేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బింగినపల్లి, ఊళ్లపాలెం మత్స్యకారులకు ఉలవపాడు మండలం కరేడు మత్స్యకారులకు మధ్య ఎన్నో సంవత్సరాలుగా మన్నేరులో చేపల వేట విషయమై గొడవలు ఉండేవని దీంట్లో రాజకీయ జోక్యం కూడా ఉందన్నారు. తాను ఇన్‌చార్జిగా వచ్చిన తరువాత సమస్య పరిష్కారానికి కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డితో కలిసి కృషి చేశానని, ఇప్పుడు మత్స్యకారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా మన్నేరులో చేపల వేట సాగిస్తున్నారన్నారు. మత్స్యకారులకు అండగా ఉంటానని చెప్పే ఎమ్మెల్యే స్వామి ఈ సమస్యను ఎందుకు పట్టించుకోలేదని, ఇదేనా మత్స్యకారులకు ఆయన ఇచ్చే సహకారం అని ఎద్దేవా చేశారు. ఊళ్లపాలెం గ్రామ పంచాయతీలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 2.73 కోట్ల 87 వేల రూపాయల పలు అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. ఒక్క ఊళ్లపాలెంలోనే జరిగితే మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో ఎన్ని కోట్ల అభివృద్ధి జరిగిందో అర్థమవుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన సాగించాడని, కానీ ప్రతిపక్షాలు మాత్రం అర్థం పర్థం లేని ఆరోపణలు చేయటమే కాక తన అనుకూలమైన పత్రికల ద్వారా ఇది వాస్తవం అనే టట్లు ప్రయత్నిస్తున్నారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టేవి కాదన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను అత్యంత మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు మంత్రి సురేష్ ఎస్సీ కాలనీ వద్ద డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి, పంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శివాలయం, గ్రామ దేవత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టైలర్స్ డే సందర్భంగా టైలర్స్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఎంపీడీవో టీ నాగేష్‌కుమారి, సర్పంచ్ పాకనాటి అనసూర్యమ్మ, ఉప సర్పంచ్ కాళహస్తి వెంకారెడ్డి, ఎంపీటీసీ తంబు ఆదినారాయణ, పాకనాటి సుబ్బారెడ్డి, తంబు రఘురామయ్య, బిళ్లా కోటేశ్వరరావు, కుర్రి నరశింహారావు, కారాని నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, తంబు సుబ్బులమ్మ, రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి రావూరి ప్రభావతి, పురిణి దేవ, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, షేక్ కరీం, పంచాయతీ రాజ్ డీఈ రవిబాబు, ఏఈ కోట శ్రీహరి, డాక్టర్ వంశీధర్, ఏఓ సుధాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ఊళ్లపాలెంలో హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి ఆదిమూలపు సురేష్

వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ సమన్వయకర్తగా

చెవిరెడ్డి భాస్కరరెడ్డి



ఒంగోలు: వైఎస్సార్‌సీపీ ఒంగోలు పార్లమెంట్ సమన్వయకర్తగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వైఎస్సార్ సీపీ తరఫున గెలిచిన ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం ఉదయం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో ప్రకటించడంతో రీజినల్ కోఆర్డినేటర్‌గా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఒంగోలు పార్లమెంట్ సమన్వయకర్తగా ప్రకటించారు. ఈయన ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గాను, చంద్రగిరి శాసనసభ్యునిగా, గతంలో తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. చంద్రబాబు సొంత నియోజకవర్గం అయిన చంద్రగిరి నుంచి 2014, 2019లో శాసన సభ్యునిగా విజయం సాధించారు. ఇటీవల వైఎస్సార్ సీపీ ఒంగోలు, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గాల కోఆర్డినేటర్‌గా ఈయనను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నియమించారు. తాజాగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని వైఎస్సార్ సీపీ పార్లమెంట్ సమన్వయకర్తగా ప్రకటించడంతో పార్టీలో నూతనోత్సాహం నెలకొంది.

ఉద్యోగులకు అండగా ఉంటా



ఎన్‌జీఓ సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

● ఎన్‌జీవో హోంను ప్రారంభించిన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులకు ఏ అవసరమొచ్చినా అండగా ఉన్నానని, తన దగ్గరకు వచ్చిన ప్రతి ఉద్యోగి సమస్యలు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో సేవలందించానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఏపీఎన్‌జీవో భవనం, కళ్యాణ మండపాన్ని బాలినేని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఉద్యోగులకు, ఏపీఎన్‌జీవో అసోసియేషన్‌కు శక్తి వంచన లేకుండా సహకారం అందించామని ఇకముందు కూడా ఉద్యోగులకు అండగా ఉన్నామని చెప్పారు. పదేళ్లకు పైగా పట్టిన భవన నిర్మాణానికి తగిన సహకారం అందించామన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లు రూ.2 లక్షలు కూడా తన సొంత నిధులతో చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఒంగోలు నగర పరిధిలో 22 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం సంతోషం కలిగిస్తోందన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ మార్గంలో విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే తనకు తెలుసన్నారు. ఎదిగేకొద్దీ ఒదిగే ఉండాలన్న ఆయన మాటలను పాటిస్తున్నానని, కన్నతల్లిలాంటి పార్టీకి ఎప్పుడూ ద్రోహం చేయరాదని ఆయన చెబుతూ ఉండేవారన్నారు. ఉద్యోగుల సమస్యల గురించి తాను సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లానని, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు కూడా త్వరలో వస్తాయన్నారు. చివరిసారిగా పోటీ చేస్తున్న తనకు ఉద్యోగులు, ఎన్‌జీఓ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు అండగా ఉండాలని కోరారు.

బాలినేనికి అండగా ఉంటాం...

ఏపీఎన్‌జీవో అసోసియేషన్ నాయకులు, ఇతర అతిథులు మాట్లాడుతూ ఎన్‌జీవో హోం నిర్మాణం పూర్తి కావడంలో బాలినేని ప్రధాన పాత్ర పోషించారని, ఆయనకు ఉద్యోగులు అండగా ఉంటారన్నారు. ఎప్పుడు వెళ్లి ఏ సహాయం అడిగినా ఎన్నిసార్లు అడిగినా కాదనకుండా సహకరించారని కొనియాడారు. బాలినేనిని గెలిపించుకోవడం తమ బాధ్యత అన్నారు. నూతనంగా నిర్మించిన భవనం, కళ్యాణ మండపం ఉద్యోగులందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఏపీఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కూచిపూడి శరత్‌బాబు, ఆర్‌సీహెచ్ కృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, సహాధ్యక్షుడు పురుషోత్తమనాయుడు, ఇతర నాయకులు వెంకటేశ్వరరావు, శివకుమార్, ఏడుకొండలు, రోజ్‌కుమార్, తోట శ్రీను, ప్రసన్న, మంజేష్, షరీఫ్, వీరయ్య, సునీల్, నాగరాజు, రవితేజ, మాధవి, కోటేశ్వరమ్మ పలు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- 5వ ఏడాది రైతు భరోసా కింద రూ.59.67 కోట్లు రైతుల ఖాతాల్లోకి
- వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల కింద రూ.11.1 కోట్లు
- జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ

ఒంగోలు అర్బన్: రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ అన్నారు. బుధవారం వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్, వడ్డీరాయితీ, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు పథకం కింద తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేశారు. దీనికి అనుబంధంగా ప్రకాశం భవనంలో కార్యక్రమం నిర్వహించారు. దీనిలో జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, హార్టీకల్చర్ అధికారి గోపీకృష్ణ, ఏపీఎంఐపీ పీడీ రమణ, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వరుసగా ఐదో ఏడాది వైఎస్ఆర్ రైతు భరోసా పథకం కింద ఈ ఏడాది మూడో విడతగా రూ.2 వేల చొప్పున 2,95,585 మంది రైతుల ఖాతాల్లో రూ.59.67 కోట్లు, వరుసగా నాల్గవ ఏడాది సున్నా వడ్డీ పంట రుణాల కింద రబీ 2021-22, ఖరీఫ్ 2022 సంవత్సరానికి సంబంధించి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 39,263 మంది రైతులకు రూ.11.01 కోట్ల వడ్డీ రాయితీ సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 5 విడతల్లో రైతు భరోసా పథకం కింద 2,95,585 మంది రైతులకు రూ.1820.90 కోట్ల మేర ఆర్థిక సహాయాన్ని అందించినట్లు చెప్పారు. సున్నా వడ్డీ రాయితీ కింద ఇప్పటి వరకు జిల్లాలో 1,09,733 మంది రైతులకు రూ.29.71 కోట్లు రైతు ఖాతాల్లో జమ చేసినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు అండగా ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలు నేరుగా రైతులకు అందజేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 57 నెలల కాలంలో 1 లక్ష 80 వేల కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం హర్షణీయమన్నారు.



రైతులకు వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ చెక్కు అందజేస్తున్న జేసీ ఆర్.గోపాలకృష్ణ తదితరులు

రైతు బిడ్డ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతు బిడ్డలా రైతులను ఆదుకుంటున్నారు. వ్యవసాయం మీదే ఆధారపడి జీవించే మాకు నాలుగు ఎకరాల భూమి ఉంది. దానిలో వేరుశనగ సాగు చేస్తున్నాం. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయాన్ని మా ఖాతాల్లో జమ చేశారు. పంట నష్టపోతే పంట నష్ట పరిహారం కూడా అందజేశారు. సున్నా వడ్డీ పంట రుణాలు పథకం, వైఎస్ఆర్ జలకళ పథకాలతో కూడా లబ్ధి పొందాం. పింఛన్ కూడా రావడంతో కుటుంబం మొత్తం ఎంతో సంతోషంగా జీవనం సాగిస్తున్నాం.

– పాటిబండల వెంకటేశ్వర్లు, రైతు, కొప్పోలు గ్రామం

సీఎం జగన్ సహాయం మరువలేనిది



సీఎం జగన్ రైతులకు చేస్తున్న సహాయం మరువలేనిది. ఉన్న 3 ఎకరాల్లో వేరుశనగ పంట సాగు చేస్తున్నాం. గతంలో పంట సీజన్‌లో పంట సాగు చేసుకునేందుకు పెట్టుబడి కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ప్రస్తుతం పెట్టుబడి కింద ఏడాదికి ఒక రైతు కుటుంబానికి మూడు విడతల్లో రూ.13,500 పెట్టుబడి సాయం ఇవ్వడం వల్ల సాగుకు ఇబ్బంది లేకుండా పోయింది. సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించడంతో పాటు ధాన్యం కొనుగోలు వంటి సేవలతో రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. పింఛన్ కూడా వస్తుడటంతో ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా కుటుంబం మొత్తం సంతోషంగా జీవిస్తున్నాం.

– చెన్నారెడ్డి అంజయ్య, రైతు, చింతల గ్రామం, కొత్తపట్నం మండలం

క్లుప్తంగా

అర్ధవీడులో పులి సంచారం కలకలం


పంటపొలాల్లో ఉన్న అడుగులు

అర్ధవీడు(కంభం): మండలంలోని పలు గ్రామాల అటవీ ప్రాంతాల్లో తరుచూ పులిసంచారంపై రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. తాజాగా మండలంలోని గన్నెపల్లి పంటపొలాల సమీపంలో చిరుతపులి, రెండు పిల్లలు తిరుగుతుండటంతో రైతులకు భయాందోళనకు గురవుతున్నారు. పంటపొలాలకు సమీపంలో ఉన్న ఈర్లకట్ట చెరువు వద్దకు మంచినీళ్లు తాగేందుకు పులి వస్తుందని స్థానికులు అనుమానిస్తున్నారు. అయితే ఈ ప్రాంత పరిధిలో పులి సంచరిస్తున్న మాట వాస్తవమేనని, ప్రస్తుతం పంటపొలాల్లో కనిపించిన అడుగులు పులివి కాదని, రేసు కుక్కవి అయి ఉండవచ్చని ఫారెస్టు అధికారులు చెబుతున్నారు. రైతులు భయపడాల్సిన పని లేదని, ట్రాప్‌కెమెరాలు అమర్చి పులి జాడలు పసిగడతామని తెలిపారు.

కందుకూరు సమన్వయకర్తగా బుర్రా



కందుకూరు: వైఎస్సార్ సీపీ కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్తగా కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాత్రి పార్టీ కేంద్ర కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2014లో కందుకూరు నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభించి అప్పట్లో పార్టీ సమన్వకర్తగా కూడా వ్యవహరించారు. 2019లో కనిగిరి నుంచి భారీ మెజార్టీతో విజయ సాధించారు. 2024 ఎన్నికలను సీట్ల సర్దుబాటులో భాగంగా కందుకూరుకు బుర్రాను సమన్వయకర్తగా పార్టీ అధిష్టానం నియమించింది. ఈ నేపథ్యంలో పలువురు వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

హెచ్‌ఎం టెస్టు దరఖాస్తుకు పొడిగింపు

ఒంగోలు: జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జరగనున్న హెచ్‌ఎం అకౌంట్ టెస్టుకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.సుభద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.60 అపరాధ రుసుంతో మార్చి 4వతేదీ వరకు పొడిగించామన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఫారాలను పూర్తిచేసి ప్రింట్ కాపీని మార్చి 7వ తేదీ లోగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలి

ఒంగోలు: ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ (పీఏ) టెస్టుకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్‌టిక్కెట్లను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్‌ఈ.ఏపీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.సుభద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష మార్చి 3వ తేదీ జరుగుతుందన్నారు.

తెలుగుదేశం పార్టీ మునిగే నావ

- మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు ఇన్‌చార్జి మేరుగు నాగార్జున


నందిపాడులో ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: తెలుగుదేశం పార్టీ మునిగే నావ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఇన్‌చార్జి మేరుగు నాగార్జున అన్నారు. మండలంలోని నందిపాడు గ్రామంలో బుధవారం గ్రామస్తులతో పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తుల్లో భాగంగా తెలుగుదేశం పార్టీలోని నేతలంతా అయోమయంలో ఉన్నారన్నారు. సిద్ధం సభల దెబ్బకు టీడీపీలోని నేతలు ఉలిక్కిపడుతున్నారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని పొత్తులు పెట్టుకున్నా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. ప్రజలను మోసం చేయడంలో ఆరితేరిన చంద్రబాబును..ఇకపై ఎవ్వరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలన్నారు. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో చంద్రబాబు ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలను నిలువునా చేశాడని ధ్వజమెత్తారు. చంద్రబాబుతో ప్రయాణం మునిగే నావతో గమ్యాన్ని చేరుకోవాలనుకోవడమేనని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు హితవు పలికారు. రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో తీసుకువెళుతూ ప్రతి అక్క చెల్లెమ్మలకు పథకాలు అందిస్తూ వారి కుటుంబాల అభివృద్ధికి పాటు పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మేలు జరిగితే నాకు ఓటు వేయండని అడిగే దమ్మున్న ముఖ్యమంత్రి ఒక్క జగన్‌మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకొని రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపుకునేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మండవ అప్పారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ మూసా, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఓబులరెడ్డి, బాల చంద్రమౌళి పూనాటి చిన్న అప్పారావు, సర్పంచ్ అరుణ శ్రీకాంత్, ఉన్నం కామేశ్వర రావు కోడూరి అంజయ్య, మద్దినేని చెంచయ్య రెబ్బవరపు కిరణ్, మేడికొండ మల్లికార్జున్ పాల్గొన్నారు.

కేసుల భయంతో సర్వేయర్ ఆత్మహత్య

- వీడిన విద్యార్థిని అదృశ్యం కేసు
- తల్లిదండ్రులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన విద్యార్థిని
- ఎస్పీ ఆదేశాలలో కేసును వేగవంతంగా ఛేదించిన పోలీసులు


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రామరాజు

పామూరు: బాలిక నిర్బంధం, లైంగిక దాడిలో కేసుల భయంతోనే సీఎస్‌పురం మండలం అంబవరం సచివాలయ సర్వేయర్ కుమ్మిత గోపిరెడ్డి (26) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని కనిగిరి డీఎస్పీ ఆర్ రామరాజు తెలిపారు. సీఎస్‌పురం కేజీబీవీ విద్యార్థిని అదృశ్యం, అంబవరం సచివాలయ సర్వేయర్ గోపిరెడ్డి ఆత్మహత్య ఘటనపై బుధవారం పామూరు పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాలు.... సీఎస్‌పురం కేజీబీవీలో అదే గ్రామానికి చెందిన విద్యార్థిని పదో తరగతి చదువుతుంది. ఈ నెల 24వ తేదీ పాఠశాల నుంచి ఇంటికి వెళుతున్నాని చెప్పి విద్యార్థిని అదృశ్యమైంది. అయితే విద్యార్థిని ఒంగోలులో ఉన్నట్లు తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులు, బంధువులు ఒంగోలు వెళ్లి 28వ తేదీ సీఎస్పురం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బాలికను రాచర్ల మహిళా ఎస్సై కృష్ణపావని విచారించగా బాలిక పలు వివరాలు వెల్లడించిందని డీఎస్పీ తెలిపారు. కేజీబీవీలో పదో తరగతి చదువుతున్న బాలిక అప్పుడప్పుడు అదే గ్రామంలోని తన అమ్మమ్మ వాళ్ల ఇంటికి వెళ్లేది. అమ్మమ్మ ఇంటి పక్కన సీఎస్‌పురం మండలంలోని అంబవరం కొత్తపల్లె సచివాలయంలో సచివాలయ సర్వేయర్‌గా పనిచేసే చీమకుర్తి మండలం దేవరపాలెం గ్రామానికి చెందిన కుమ్మిత గోపిరెడ్డి బాలికతో చనువుగా మాట్లాడేవాడు. ఈ క్రమంలో ఈ నెల 24న విద్యార్థిని జ్వరం రావడంతో పాఠశాల నుంచి ఇంటికి వచ్చింది. ఆ సమయంలో ఇంటికి తాళం వేసి ఉండటంతో తనకు పరిచయం ఉన్న గోపిరెడ్డి గదికి వెళ్లింది. అయితే సర్వేయర్ గోపిరెడ్డి బాలికను గదిలో బంధించి ప్రేమిస్తున్నాను, పెళ్లి చేసుకుంటానని బలవంతంగా రెండుసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ నెల 25న బాలిక కనిపించడం లేదన్న విషయం పోలీసులకు ఫిర్యాదు రావడంతో గోపిరెడ్డి అదే రోజు రాత్రి ద్విచక్రవాహనంపై విద్యార్థినిని ఒంగోలు బాలసదన్‌లో వదిలిపెడతానని తీసుకువెళ్లాడు. అయితే బాలసదన్‌కు తాళాలు వేసి ఉండటంతో ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ వద్ద వదిలి వెళ్లిపోయాడు. కేసు విచారణలో భాగంగా గోపిరెడ్డి పాత్ర ఉందని తెలుసుకున్న పోలీసులు

ఈ నెల 26న అతన్ని పిలిపించి విచారించారు. విచారణలో తాను బాలికను ఒంగోలు తీసుకువెళ్లానని, తీసుకువస్తానని చెప్పాడు. అదేరోజు గోపిరెడ్డి తన స్నేహితులు వెంకట చంద్రశేఖర్, శ్రీరాం, గురుబ్రహ్మం, బాలు మహేంద్ర, మోహన్‌రావులతో కలిసి కారులో ఒంగోలు వెళ్లారు. అక్కడ స్నేహితులకు కాలకృత్యాలకు వెళుతున్నానని చెప్పి అదృశ్యమయ్యాడు. అయితే బాలికపై లైంగిక దాడికి పాల్పడినందున కేసు నమోదు చేసి జైలుకు పంపుతారన్న భయంతో ఈ నెల 27వ తేదీ ఉదయం 6 గంటల సమయంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అదే సమయంలో బాలిక ఒంగోలులో ఉన్న బంధువుల వద్దకు వెళ్లి విషయం తెలియజేయడంతో వారు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి సీఎస్‌పురం తీసుకువచ్చారు. విద్యార్థినికి వైద్య పరీక్షల అనంతరం తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాలతో బృందాలుగా ఏర్పడిన పోలీసులు కేసును త్వరితగతిన ఛేదించారు. కార్యక్రమంలో పామూరు సీఐ ఎం రామానాయక్, ఎస్సైలు సీఎస్‌పురం బి.ప్రేమ్‌కుమార్, పామూరు ఎం సైదుబాబు, రాచర్ల కృష్ణపావని, సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లు సంక్షేమ రథసారథులు

- పథకాల అమల్లో వలంటీర్లది కీలకపాత్ర
- వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు


వలంటీర్లకు పురస్కారాలు అందజేసి సన్మానిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు, అధికారులు

పొదిలిరూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చడంలో వలంటీర్లు రథసారథులుగా వ్యవహరిస్తున్నారని, వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. పొదిలి–దర్శి రోడ్డులోని మంజునాథ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కన్న తల్లిని కూడా చూడడానికి వెనుకాడుతున్న తరుణంలో వలంటీర్లు బాగా పనిచేసి మన ప్రభుత్వానికి దేశంలోనే మంచి పేరు వచ్చేలా కృషి చేశారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో వలంటీర్లదే కీలక పాత్ర అన్నారు. టీడీపీ హయాంలో పథకాలు మంజూరు కావాలంటే నాయకులు, జన్మభూమి కమిటీలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలలు తరబడి తిరగాల్సి వచ్చేదన్నారు. కానీ జగనన్న ప్రభుత్వంలో అవినీతికి అస్కారం లేకుండా ప్రజల వద్దకే సేవలు అందుతున్నాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఒక్కటే బడ్జెట్ ఉందని, కానీ ఇప్పుడు అమలు జరుగుతున్న పథకాలు చంద్రబాబు పాలనలో ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. లబ్ధిదారులు కష్ట కాలంలో ఉన్న సమయంలో సొంత ఖర్చులతో సుదూర ప్రాంతాలకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. పొదిలి మండలంలో 350 మంది వలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలు ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు పూలమాల, శాలువాతో సత్కరించారు. నగర కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ ఎస్‌కే గౌసియాబేగం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలన్నింటినీ పరిష్కరిస్తా

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్


ఊళ్లపాలెం పల్లెపాలెంలో మత్స్యకారులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): సమస్యలు తెలియజేస్తే వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. సింగరాయకొండ మండలం ఊళ్లపాలెంలో బుధవారం పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమంలో మంత్రి సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే తన కర్తవ్యమని, అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నియోజకవర్గానికి ఇన్‌చార్జి పంపించారన్నారు. జగన్ బాటలోనే తాను ఇచ్చిన మాట జవదాటనని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. తాను యర్రగొండపాలెం, సంతనూతలపాడు నియోజకవర్గాల అభివృద్ధికి విశేష కృషి చేశానని వివరించారు. మండలంలోని ప్రధానంగా తాగు, సాగునీరు సమస్య ఉందన్నారు. ఈ గ్రామానికి వెళ్లినా విద్యుత్ స్తంభాల సమస్య చెబుతున్నారని, ఇప్పటికే లారీ విద్యుత్ స్తంభాలు తీసుకుని వచ్చానని, అవసరమైతే మరో లారీ విద్యుత్ స్తంభాలు తీసుకుని వస్తానని తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేసి లో ఓల్టేజీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఊళ్లపాలెంలో శివాలయం వద్ద కోనేరును ఉడా నిధులతో అభివృద్ధి చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేస్తానన్నారు. ఊళ్లపాలెం, పాకల, బింగినపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి రామతీర్థం జలాలు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సముద్రంలో కడలూరు సోనా బోట్ల నుంచి రక్షణ కల్పించేందుకు స్పీడ్ బోట్లు ఏర్పాటుకు కృషి చేస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని వివరించారు. పాకలలో తన సొంత నిధులతో గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేశానన్నారు. అంతకు ముందు భారీ క్రేన్‌తో భారీ గజమాలతో మంత్రి సురేష్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. తరువాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను మంత్రి సురేష్ స్వయంగా కలిసి బాగా చదివి గ్రామానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. చలివేంద్రం దిబ్బకాలనీలో జరిగిన కార్యక్రమంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఇస్తానని, ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మత్స్యకార గ్రామాలైన దేవలం పల్లెపాలెం, బేసిన్ పల్లెపాలెం, బాలివద్ద పల్లెపాలెం, పంచాయతీ కార్యాలయం సెంటర్‌లో సమావేశాలు నిర్వహించి ప్రజలు సమస్యలను తెలుసుకున్నారు.

సర్పంచ్ పాకనాటి అనసూర్యమ్మ, ఉప సర్పంచ్ కాళహస్తి వెంకారెడ్డి, ఎంపీటీసీ తంబు ఆదినారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, తంబు రఘురామయ్య, బిళ్లా కోటేశ్వరరావు, పురిణి దేవ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

‘పడమటి గాలి’కి 25 వసంతాలు


విశేషంగా ప్రేక్షకులు అలరిస్తున్న పడమటి గాలి నాటకోత్సవం

ఒంగోలు మెట్రో: స్థానిక పెద్ద పోస్ట్ ఆఫీస్ దగ్గర హైదరి క్లబ్‌లో బుధవారం రాత్రి ఏడు గంటలకు ‘పడమట గాలి’ నాటకం ప్రేక్షకులను కట్టిపడేసింది. రైతుల జీవితం, వారు అనుభవించే కష్టాలు, ప్రకృతి వైపరీత్యాలు, పంట కోసం అప్పులు చేసే విధానం, రైతుబిడ్డల విదేశీ మోజు తదితర అంశాలుగా ప్రముఖ నాటక రచయిత పాటిబండ్ల ఆనందరావు రచించిన, పడమటి గాలి నాటకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రదర్శన చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. తాత ముత్తాతల నుంచి సంక్రమించిన భూమిని వదులుకోలేక ఎన్ని కష్టాలు ఎదురైనా వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించే రైతు, విలాస జీవితం పై మోజుతో అమ్మాయి తల్లిదండ్రులపై ఒత్తిడి చేసే యువతరం మధ్య సంఘర్షణలు సహజసిద్ధంగా ప్రేక్షకులను మైమరిపించాయి. విశ్రాంతి ఐఏఎస్ అధికారి జీ బలరామయ్య, యార్లగడ్డ బుచ్చయ్య చౌదరి, బాలినేని నాగేశ్వరరావు, ఉన్నం వెంకట శేషయ్య, మద్దినేని హరిబాబు, మోటుపల్లి శ్రీరామమూర్తి, కేఎల్ నరసింహారావు, యశోద భవాని, తదితరులు అద్భుతంగా వారి వారి పాత్రలకు జీవం పోశారు. సురభి నాగరాజు, ఏసు పాదం , ప్రశాంతులు, సంగీత సహకారం అందజేశారు.

సిద్ధం సభను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి: మేదరమెట్ల హైవే వద్ద మార్చి 10న జరగనున్న సిద్ధం సభను జయప్రదం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సంతనూతలపాడు ఇన్‌చార్జి మేరుగు నాగార్జున పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సిద్ధం సభను జయప్రదం చేయాలని కోరుతూ నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్చి నెల 3న జరగాల్సిన సిద్ధం సభ 10వ తేదీకి వాయిదా పడిందన్నారు. సభకు సంతనూతలపాడు మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఎక్కువ మంది కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన సిద్ధం సభల కంటే ప్రకాశం, బాపట్ల జిల్లాల పరిధిలో నిర్వహించే సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోయేలా పార్టీ అధినాయకత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని గ్రామాల వారీగా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీలోని వివిధ స్థాయిలలోని నాయకులను పరిచేయం చేసుకున్నారు. రానున్న ఎన్నికల్లో సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున తనను మంచి మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బి.విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగనన్న


శింగన్నపాలెం ఎస్సీ కాలనీలో మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

- శింగన్నపాలెంలో బూచేపల్లికి ఘన స్వాగతం
- సంక్షేమ పథకాలు అమల్లోనే ఏపీ నంబర్‌వన్

ముండ్లమూరు: పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్నారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని శింగన్నపాలెం గ్రామంలో బుధవారం మన ఊరు మన శివన్న కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామంలోని పోలేరమ్మ, నాగార్పమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి, ఆయన సతీమణి నందినీలకు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న బూచేపల్లి కుటుంబంపై నమ్మకంతో పేదలకు సేవ చేసుకునే భాగ్యం మరోసారి కల్పించారన్నారు. మీ రుణం తీర్చుకునేందుకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 2004 నుంచి నియోజకవర్గ ప్రజలు బూచేపల్లి కుటుంబంపై చూపుతున్న ప్రేమ ఆదరాభిమానాలు మరువలేనివన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రాన్ని దేశంలో మొదటిస్థానంలో నిలబెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే అన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యే లక్ష్యంగా ఇంగ్లిష్ మీడియంతో పాటు నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చంద్రబాబు మహిళలను మోసం చేస్తే సీఎం జగనన్న రూ.25వేల కోట్లు రుణమాఫీ చేసి ఆదుకున్నారని చెప్పారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాబిడ్డ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న సైన్యం వలంటీర్లు, మహిళలు కలిసికట్టుగా పనిచేసి జగనన్నను మళ్లీ సీఎం చేసుకునేందుకు కష్టపడాలని చెప్పారు. మండల ఇన్‌చార్జి కె.వెంకటరత్నం, కాపా నరసింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, పార్టీ మండల అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, వైస్ ఎంపీపీలు బంకా రమణమ్మ నాగిరెడ్డి, వేముల పద్మజానికరామయ్య, సర్పంచ్‌ల సంఘ మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, శింగన్నపాలెం సర్పంచ్ కందిమళ్ల గీతాంజలి, ఎంపీటీసీ బత్తిన కృష్ణయ్య, మాజీ సర్పంచ్ గోపనబోయిన వీరరాఘవులు, ఎంపీటీసీ తేలుకుట్ల బ్రహ్మం, నాయకులు వీరమల్లు శ్రీనివాసరావు, అచ్చుకట్ల ఎలీషా, మాతంగి ఏసేబు, మోనా, కోయి వెంకటేశ్వర్లు, పులి చిన్నా, సర్పంచ్‌లు గోపనబోయిన వెంకటేశ్వర్లు, గోరంట్ల రాంబాబు, వేముల పద్మా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.